

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

2




# సంగారెడ్డి మెదక్

శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:06


# చదువులో సత్తా చాటిన భవాని..

## 'తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రూ.లక్ష పురస్కారం'






- పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ పాఠశాల ఉపాధ్యాయులు . స్థానిక ప్రముఖుల చేతి మీద విద్యార్థినికి ఘన సన్మానం..

**కల్హేర్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లాలోని సంయుక్త మండలమైన కల్హ్ ర్ /సిర్గాపూర్ చెందిన భవాని విద్యార్థి ని.ప్రముఖ సంస్థ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లి' లిచదువుకో తెలంగాణ మిషన్ టెన్త్ క్లాస్ ప్రోగ్రాం'లో సిర్గాపూర్ విద్యార్థిని ప్యాటా భవాని ప్రతిభ చాటుకుంది.

మిగతా 2 లో

# ఎస్సీ బాలుర హాస్టల్‌లో తహసీల్దార్ తనిఖీ...



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్‌లోని టీజీ ఎస్సీ (బాలుర) హాస్టల్‌ను కొండాపూర్ తహసీల్దార్ అశోక్ జీపీఓతో కలిసి గురు వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని పలు వసతులను పరిశీలించి విద్యార్థులకు అందు తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను తెలుసు కున్నారు.

మిగతా 2 లో

## పరిసరాలు పరిశుభ్రం.. ఆహారం, వసతి సంతృప్తికరం.. - తహసీల్దార్ అశోక్

# చదువులో సత్తా చాటిన భవాని..

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా

## రూ.లక్ష పురస్కారం.

మొదటిపేజీ తరువాయి


SHRIRAM Group

CERTIFICATE
OF EXCELLENCE
Mission 10th Class Scholarship Program
Proudly Presented to
PYATE BHAVANI
For achieving outstanding academic excellence and securing
CONSTITUENCY TOPPER, NARAYANKHED
Recognising your dedication, hard work and excellence
We applaud your success and wish you a bright and inspiring future
Dr Varun Kishore
Chief Marketing Officer
Shriram Life Insurance Co. Ltd

నియోజకవర్గ స్థాయిలో టాపర్‌గా నిలిచిన భవానిని గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా రూ.1 లక్ష నగదు అవార్డుతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నారాయణఖేడ్ మేనేజర్ సాయిలు, బీడీఎం బైండ్ల అశోక్, సిర్గాపూర్ ఎంఈఓ నాగారం శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులు విద్యార్థిని భవానిని అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.



# ఎస్సీ బాలుర హాస్టల్‌లో తహసీల్దార్ తనిఖీ...

మొదటిపేజీ తరువాయి

హాస్టల్ ప్రాంగణంతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా, మంచి స్థితిలో ఉన్నాయని తహసీల్దార్ అశోక్ తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతగా, బాగుందని, నివాస గదులు కూడా పరిశుభ్రంగా,






సౌకర్యవంతంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే వాష్‌రూమ్‌లు సైతం పరిశుభ్రంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రతను ఇదే విధంగా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు

## తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మెదక్ (ప్రజా జ్యోతి)



పెద్ద శంకరంపేట మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాజీ జెడ్పిటిసి విజయరామరాజు గారి సోదరులు బూత్కూరు సుభాష్ చంద్రబోస్ గారి జన్మదిన సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ మాజీ సర్పంచ్ సువర్ణ అంజయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్ మాజీ కోషన్స్ సభ్యులు యాదుల్లా మాజీ ఎంపిటిసి పోరం అధ్యక్షులు దత్తు మాజీ సర్పంచులు శంకరయ్య శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# వినాయకులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**మెదక్ (ప్రజా జ్యోతి)**

పెద్ద శంకరంపేట మండలంలో లక్ష్మాపూర్ లో గ్రామంలో నెలకొల్చిన వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన గౌరవ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ .మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. బూత్కూరి సుభాష్ చంద్రబోస్ .సర్పంచ్ సువర్ణ అంజయ్య .మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్. మాజీ కోఆప్షన్ సభ్యులు యాదుళ్ళ .గ్రామ ఉపసర్పంచ్ బిచ్చం సావిత్రి సాయిలు .గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బాలామృతంతో చిన్నారులకు పోషక బలం

**రాయికోడ్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

బాలామృతంతో చిన్నారుల్లో రోగనిరోధక శక్తి మెరుగుపడటంతో పాటు,శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని అంగన్వాడీ టీచర్ లక్ష్మి అన్నారు. మండల పరిధిలోని షాపూర్ మొదటి అంగన్వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడీ టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మునగాకు,తోటకూరతో పాటు వివిధ రకాల ఆకుకూరలను ఉపయోగించి పోషకాహార వంటకాల తయారీపై తల్లులకు అవగాహన కల్పించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగు దలకు పోషకాహారం ఎంతో అవసరమని, ఇంటివద్ద సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు,ఇతర పోషక పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేయాలని సూచించారు.బాలామృతంతో తియ్యటి లడ్డూలతో పాటు వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి తల్లులకు చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిరదర్ నాగేశ్వర్‌రావు,మండల పిఆర్ఎఈ దేవయ్య,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఆయమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మారేపల్లిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్..

## - ఎస్ఐఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో పరిశీలన..

**కొండాపూర్ప్రజా జ్యోతి**



ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలోని 254, 256, 257 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ అశోక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఓటర్ల వివరాల పరిశీలన, జాబితాలో ఉన్న వివరాల సక్రమత, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా తీసుకుంటున్న చర్యలను తహసీల్దార్ అశోక్ పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

**ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడడంతో పాటు, ఓటర్ల వివరాల్లో ఏవైనా మార్పులు లేదా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

# దౌల్తాబద్ లో జర్నలిస్ట్ కొప్పు నర్సింలు కు 10 వ వర్ధంతి

**హత్నూర 24 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)**



సామాజిక,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, అలుపెరుగని అక్షర యోధులు దివంగత సీనియర్ జర్నలిస్టు కామ్రేడ్ కొప్పు నర్సింలు 10వ వర్ధంతి సందర్భంగా మండలంలోని దౌల్తాబాద్ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సలహా దారులు,సీనియర్ జర్నలిస్ట్ మీనంపల్లి కిషన్ రావు మాట్లాడుతూ పదేళ్ల అనారోగ్య కారణంగా మరణించిన కామ్రేడ్ కొప్పు నర్సింలు,గత నలభై ఏళ్ల క్రితం మారుమూల గ్రామాల్లో అణగారిన వర్గాల శ్రేయస్సుకు పాటు పడుతూ సామాజిక న్యాయమే తన ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు.గ్రామాల్లో పెత్తందారులు సామాన్యుల పట్ల అనుసరించే దుర్మార్గ పోకడలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ తన కలం ద్వారా పతాక శీర్షికన కథనాలు రాసిన ఘనత ఆయనదే నన్నారు.పేద ప్రజలకు సామాజిక సేవలను అందిస్తూనే పాలనా యంత్రాలతో తత్సంబందాలు నెరపిన అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కూడా రాత్రనక పగలనక పోరాడుతూ 2001లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో జడ్పీటీసీ గా ఓడిపోయినా తెలంగాణ సాధనకై తీవ్రంగా కృషి చేశారన్నారు.జర్నలిజంలో ఆయన చూపిన బాటను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూనే,వారి కుటుంబానికి ఏళ్ల వేళలా చేదోడు వాదోడుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీరేశం,పటేల్ పోఛగౌడ్,జైన సత్యం, బడంపేట రామస్వామి,మహమ్మద్ కరీం, రావులకోరి వెంకటేష్,మహమ్మద్ దస్తగిరి,బల్గురి బిక్షపతి,జక్కుల శ్రీనివాస్, నాయికోటి ప్రభాకర్, కొమురగళ్ళ నాగేష్,పరమేశుల కిష్టయ్య,మహమ్మద్ జావేద్,మహమ్మద్ అబ్దుల్లా,మహిపాల్, సామాజిక నాయకులు నాగులపల్లి దాసు తదితరు.

# శ్రీ మాత్రే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవీ నవరాత్రుల కర్ర పూజ

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**



సదాశివపేట పట్టణంలోని చిన్న బసవేశ్వర మందిరం సమీపంలో శ్రీ మాత్రే అసోసియేషన్ ఆధ్వర్యంలో రాబోయే శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దుర్గా భవాని అమ్మవారి మండప ఏర్పాటుకు గురువారం ఘనంగా కర్ర పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరగాలని ప్రార్థించారు. పట్టణ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని, ఈ తొమ్మిది రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు మరియు ఆధ్యాత్మిక వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీలపల్లి వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు చిత్తసాయి, నాగులపల్లి పవన్ గౌడ్, ఉల్లిగడ్డల నాగన్న, సాయి గణేష్ మల్లికార్జున్, జిల్లపల్లి అజయ్, ఎర్ర సంక్షేయి గౌడ్, తాటికొండ నాగన్న,పెద్ద నర్సింలు గౌడ్, ధనంజయ గౌడ్,గోన శంకర్, పాండురంగారెడ్డీ, స్థానిక భక్తులు పట్టణ ప్రముఖులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలి:

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య









**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :-**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి పోలీసు, రెవెన్యూ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి సంక్షేమ శాఖలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, రోస్టర్ పాయింట్ల అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసుల పరిష్కారంపై కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. సిద్దిపేటలో మొబైల్ కోర్టు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణకు సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి కోటా మేరకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వారికి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలకు అధికారులు, ప్రజలు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించరాదని చైర్మన్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో అధికారులు జాప్యం లేదా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, యూనిఫామ్స్, పుస్తకాలు, మౌలిక వసతులు, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాల మరమ్మతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న రైతు భరోసా, రైతు బీమా, పారిశుద్ధ్య కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు.అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్న చైర్మన్, బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలను పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో శాశ్వత అంగన్‌వాడీ భవనాలు లేని కేంద్రాలకు స్థలాలను గుర్తించి, భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, భూ సేకరణలో అసైన్డ్ భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని, కమిషన్ చైర్మన్ సూచనలు, సలహాలను అమలు చేస్తామని తెలిపారు.జిల్లాలో అట్రాసిటీ కేసుల్లో 109 మంది బాధితులకు జనవరి 2026 నుంచి ఆగస్టు 31 వరకు రూ.1.70 కోట్ల పరిహారం అందించామని తెలిపారు. వీరిలో 88 మంది ఎస్సీలు, 21 మంది ఎస్టీలు ఉన్నారని వివరించారు. మరో 119 పెండింగ్ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం చెల్లించేందుకు అవసరమైన రూ.1.82 కోట్ల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను కమిషన్ చైర్మన్‌కు వివరించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోపు చార్జిషీట్లు దాఖలు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎస్సీ, ఎస్టీల నుంచి వివిధ సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య వినతులను స్వీకరించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు భరోసా.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వట్‌పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత చేరువ చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. వట్‌పల్లి మండలం గౌతపూర్ గ్రామంలో గురువారం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ తలారి స్వప్న పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పేదలు ఆహార భద్రతకు దూరం కాకూడనే ఉద్దేశంతో రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుతో పాటు అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందేలా కృషి చేస్తామన్నారు. లబ్ధిదారులు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్డుల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆజా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు ఇస్మాయిల్, కాజా, పాశా మియా, షాదుల్, మఖ్బుల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# నా పోరాటం ఫలించింది..

# తొగర్‌పల్లి రైతులకు న్యాయం జరిగింది

## మా నిరంతర పోరాటంతోనే 93 మంది రైతులకు ఇళ్ల స్థలాలు

## - మాజీ సర్పంచ్ గౌరి రెడ్డి మౌనిక శ్రీధర్ రెడ్డి..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

తొగర్‌పల్లి, అలియాబాద్‌లో భూములు కోల్పోయిన రైతుల కోసం తాము చేసిన నిరంతర పోరాటం ఫలించిందని మాజీ సర్పంచ్ గౌరి రెడ్డి మౌనిక శ్రీధర్ రెడ్డి అన్నారు. తొగర్‌పల్లి శివారులోని 418 సర్వే నంబర్‌లో అర్హులైన 93 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమన్నారు."రైతుల కోసం చేసిన పోరాటం వృథా కాలేదు.. న్యాయం జరిగే వరకు పోరాడాం.. ఇప్పుడు ఇళ్ల స్థలాలు దక్కాయి" అని ఆమె పేర్కొన్నారు.గురువారం మల్కాపూర్‌లోని శ్రీధర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రైతులకు ఇళ్ల స్థలాలు కల్పించాలని కలెక్టర్, తహసీల్దార్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. 2011లో ఇళ్ల పట్టాలు మంజూరు చేసి అనంతరం అధికారులు పట్టా కాగితాలను తిరిగి తీసుకున్నారని, తాజాగా అర్హులైన రైతులకు స్థలాలు కేటాయించడం శుభ పరిణామమన్నారు.

**ఇళ్ల స్థలాలతో సమస్యకు ముగింపు కాదు..**

**శాశ్వత పరిష్కారం కావాలి**

లబ్ధిదారులకు స్థలాలు మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ పథకం కింద ప్రతి కుటుంబానికి ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

**కాలనీకి మౌలిక వసతులు కల్పించాలి**

తొగర్‌పల్లి, అలియాబాద్‌లో కొత్తగా ఏర్పడే కాలనీకి తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, అంతర్గత రహదారులు వంటి మౌలిక వసతులను ప్రభుత్వం వెంటనే కల్పించాలని కోరారు. కేజేఎస్ ఇండియా కంపెనీ కాలనీని దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.



**గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**మాట్లాడుతూ**

ఇళ్ల స్థలాలు పొందిన ప్రతి కుటుంబంలో ఒకరికి కేజేఎస్ ఇండియా కంపెనీలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్లాట్లు, దేవాలయాలకు దారి కోసం చెట్ల తొలగింపు అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రస్తుతం దారి వదిలి పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఇళ్లు, ఉపాధి, మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

---

# జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం

## - సెప్టెంబర్ 27న నారాయణఖేడ్‌లో

## టీయూడబ్ల్యూజేఎఫ్ 3వ డివిజన్ మహాసభ

**కల్హేర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం చేస్తోందని డివిజన్ బాధ్యులు పుట్టి సంజీవ్ కుమార్, ఎం.ఏ. ఖైసర్ అన్నారు. ఈ నెల 27న నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజేఎఫ్ నారాయణఖేడ్ డివిజన్ 3వ మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంతో పాటు అక్రిడిటేషన్, వృత్తిపరమైన భద్రత, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు తదితర అంశాలపై మహాసభలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫెడరేషన్ సభ్యులు, యూనియన్ బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై మహాసభలో సమాలోచన జరగనున్నట్లు తెలిపారు.అలాగే యూనియన్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో పాటు జర్నలిస్టులందరి భాగస్వామ్యంతో సంఘటితంగా పనిచేసేలా భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

**ముఖ్య అతిథులు:**




మహాసభకు టీయూడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఏ. సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పిల్లి రాంచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాండు, మునిగాల మానిక్ ప్రభు, జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి సిలంకోటి సురేందర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**

-భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం సంగారెడ్డి జిల్లా సైన్స్ కేంద్రంలో ప్రశాంతమైన, స్నేహపూర్వక వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికలకు స్టేట్ అసిస్టెంట్ సెక్రటరీ జాన్ శామ్యూల్, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటేశ్వర్లు పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సమావేశంలో స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లను ఉద్దేశించి జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందడంతో పాటు జీవన నైపుణ్యాలు మెరుగుపడతాయని అన్నారు. పోలీస్ శిక్షణలో నిర్వహించే కవాతు, శిక్షణా కార్యక్రమాల తరహాలోనే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లోనూ క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సేవా దృక్పథానికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన క్యాంపును ముందస్తు ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించినందుకు క్యాంప్ నిర్వహణ బృందాన్ని అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. స్టేట్ అసిస్టెంట్ సెక్రటరీ జాన్ శామ్యూల్ మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2,000కు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా క్యాంపులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరగగా, సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.

నూతన జిల్లా కార్యవర్గం

జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు:

గౌరవ జిల్లా కలెక్టర్

జిల్లా చీఫ్ కమిషనర్:

జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)

ఉపాధ్యక్షులుగా

లి జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి

లి జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి

లి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్










లి జిల్లా పౌర సంబంధాల అధికారి విజయలక్ష్మి

లి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్

లి జిల్లా పశువైద్యాధికారి వసంత కుమారి

జిల్లా కమీషనర్లుగా అంజ గౌడ్, ఎలిజబెత్

జిల్లా సెక్రటరీ గా మాధవ రెడ్డి, జిల్లా కోశాధికారి గా జీ.సుందర్ రావు, జిల్లా సంయుక్త కార్యదర్శి గా శోభ, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ లుగా ఆంజనేయులు, వందన ట్రైనింగ్ కమిషనర్లుగా చంద్రశేఖర్ గౌడ్ ,సుజాత అసిస్టెంట్ స్టేట్ హెడ్ క్వార్టర్స్ బాధ్యులుగా వీరేశం,స్వప్నశ్రీ తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.